# Condolence Meeting on the demise of
# <u>Former Prime Minister Atal Behari Vajpayee</u>

**తేది: 17.08.2018**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో మాజీ ప్రధాన మంత్రి అటల్‌బీహారీ వాజ్‌పేయ్ మృతి చెందిన కారణంగా వర్శిటీ ఉపకులపతి ఆచార్య ఇ.సత్యనారాయణ గారు సంతాప సభను ఏర్పాటు చేసి అటల్‌బీహారీ వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య ఇ.సత్యనారాయణ గారు మాట్లాడుతూ... కవి అయిన అటల్‌బీహారీ వాజ్‌పేయ్ రాజకీయ జీవితం ఆదర్శనీయమైందని, తన వాక్చాతుర్యంతో ప్రజలను మెప్పించడంతో పాటు ప్రధానిగా కూడా మెప్పించారని తెలిపారు. ఎటువంటి ఆడంబరాలకు పోకుండా సామాన్య జీవనం సాగించిన దేశభక్తుడని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్, రిజిస్ట్రార్, పీఠాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వాజ్‌పేయ్ చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించారు.










Adieu